అడ్డంకులెన్ని సృష్టించినా అంతిమ విజయం మనదే



నడికూడ : కంఠాత్మకూర్ ప్రచారంలో మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు : ధర్మారెడ్డికి గొర్రెపిల్ల, గొంగడి అందజేస్తున్న యాదవులు

- ప్రజాదరణ చూసి ప్రతిపక్షాల కళ్లమంట
- కాంగ్రెస్ గెలిస్తే 3 గంటల కరెంటే
- ఆశీర్వదించి మూడోసారి గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి

నడికూడ : 'మన హ్యాట్రిక్‌ను అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ఎన్నో అడ్డంకులు సృష్టిస్తున్నారు. అయినా ఎవరు అధైర్య పడొద్దు. ప్రజలు మనవైపు ఉన్నారు. వారు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అంతిమంగా గెలిచిలేది మనమే' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలించిన రోజుల్లో రాష్ట్రంలో ఆకలి బతుకులు ఉండేవని దుయ్యబట్టారు. మండలంలోని కంఠాత్మకూర్, రామకృష్ణపూర్ గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన చల్లా.. ప్రజలనుద్దేశించి మాట్లాడారు. 60 ఏళ్లు కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే పేదల బాధలను అర్థం చేసుకోలేదని, రైతులకు పొలాలకు నీరు ఇవ్వాలనే ఆలోచన కూడా కాంగ్రెస్ పార్టీ చేయలేదని ఆరోపించారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, ప్రతి గడపకు కేసీఆర్ పథకలు చేరాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో 24 గంటలు కరెంట్ ఎందకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా మూడోసారి బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య, జెడ్పీటీసీ కోడెపాక సుమలత, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోసగాళ్లను గెలిపిస్తే 3 గంటల కరెంటే

ఆత్మకూరు: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3గంటలు కరెంటు ఇస్తామంటున్నారని, ప్రస్తుతం బీఆర్ఎస్ హయాంలో 24 గంటల కరెంటు ఇస్తున్నామని, ఏదో కావాలో ప్రజలే ఆలోచించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని చౌళ్లపల్లి, అగ్రంపహాడ్, నాగయ్యపల్లె, అక్కంపేట, లింగమడుగుపల్లి, పెద్దాపూర్ గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా యాదవులు గొర్రెపిల్ల, గొంగడిని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఓటేసి 60 ఏళ్లు గోసపడ్డది మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రౌడీ పాలన వస్తుందని, వారి మేనిఫెస్టో, మాయమాటలను వ్యతిరేకించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓట్లేస్తే తెలంగాణను ఢిల్లీకి అప్పగిస్తారని విమర్శించారు. తనను ఆశీర్వదించి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, ప్రధానకార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, సర్పంచ్‌లు మాదాసి అన్నపూర్ణరాజు , ఎన్కతాళ్ల విజయహంశాల్, సావురే కమలరాజేశ్వర్ రావు, ఎంపీటీసీ భాగ్య, నాయకులు రవీందర్, రాజస్వామి, రాయరాకుల రవీందర్, కూస కుమారస్వామి, మహేందర్, వేణు, సాంబయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చల్లా జ్యోతి ప్రచారం

పరకాల: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమించిన బీఆర్ఎస్ అభ్యర్థి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి చల్లా జ్యోతి కోరారు. ఈ మేరకు పట్టణంలో వాడవాడకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ కృష్ణతో పాటు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక...

మండలంలోని చౌళ్లపల్లికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అదరసాని రంజిత్, హేమంత్, ప్రశాంత్, భరత్, రాకేష్ పార్టీలో చేరినవారిలో ఉన్నారు.

'చల్లా'కు మద్దతు

సంగెం: బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మండలంలోని గవిచర్ల పద్మశాలి సంఘం నాయకులు సోమవారం తీర్మానం చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు అనుమాండ్ల రమేష్ ప్రకటనలో తెలిపారు. జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఉప సర్పంచ్ చెన్నూరి యాకయ్య, గ్రామాధ్యక్షుడు పత్తిపాక రమేష్, మాజీ ఎంపీటీసీ దొనికెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ కీర్తినగర్‌లో బీఆర్ఎస్ నాయకులు సుంకరి శివ ఆధ్వర్యంలో సోమవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు కొండ రాధ, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



పరకాల : చిన్నారిని ఎత్తుకున్న చల్లా జ్యోతి

మొగిలిచర్లలో..

గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ మొగిలిచర్లలో గ్రామానికి చెందిన ఓం నమశ్శివాయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి ఓటు వేస్తామంటూ సోమవారం తీర్మానించారు. శ్రావన్‌కుమార్, యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చల్లాను లక్ష మెజారిటీతో గెలిపించాలి

దామెర: బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని రైతుబంధు మండల కోఆర్డినేటర్ బిల్లా రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పలు వీధుల్లో ధర్మారెడ్డి గెలుపు కోసం గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కల్పనకృష్ణమూర్తి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు రాజు, ప్రసాద్, సదానందం, సంపత్, సుమన్, నందం, వీరస్వామి పాల్గొన్నారు. ఊరుగొండలో సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజు, ఉపసర్పంచ్ సాగర్, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు సునీల్ రెడ్డి, సతీష్, నాయకులు వీరారెడ్డి, అక్కెళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

దామెర: మండలంలోని ల్యాదెళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం బీఆర్ఎస్‌లో చేశారు. ఎంపీపీ కాగితాల శంకర్ కండువాకప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని అన్నారు. ధర్మారెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమన్, రంజిత్, సుభాష్, చిరంజీవి, రాకేష్, భరత్, మామిడి అరవింద్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.

మాయమాటలు నమ్మి మోసపోవద్దు



మొగుళ్లపల్లి: బంగ్లాపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి



శాయంపేట: మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

మొగుళ్లపల్లి: పార్టీలు మారే నాయకుల మాయమాటల నమ్మి మోసపోవద్దని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వేములపల్లి, బంగ్లాపల్లి, కాసులపహడ్, గుడిపహడ్, నర్సింగపూర్ గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీ మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిందన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. కేంద్రం నిధులు ఇస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బీజేపీ మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రా రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ పాల్గొన్నారు.

శాయంపేట: బీజేపీతోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని మైలారం, హుస్సేన్‌పల్లి, పత్తిపాక, శాయంపేట గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, ప్రముఖ న్యాయవాది లెక్కల జలేందర్ రెడ్డి, మొగిలి, వనం నిర్మలదేవరాజ్, కోడెపాక స్వరూపసంజీవరావు, బాసాని విద్యాసాగర్, ఉప్పు రాజు, కానుగుల నాగరాజు, కొత్తపెల్లి శ్రీకాంత్, మేకల సుమన్ పాల్గొన్నారు.

టేకుమట్ల: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు విజయమ్మ అన్నారు. సోమవారం మండలంలోని గర్మిళ్లపల్లిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మేనిఫెస్టో, ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఓటర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గుర్రపు నాగరాజు, బండారి సమ్మయ్య, నాయకులు సుమన్‌రెడ్డి, దేశెట్టి సునీల్, పంజాల కుమార్, శ్రీపతి రవి, దానవేని కుమార్ పాల్గొన్నారు.

మాదిగలంతా బీజేపీకే ఓటు వేయాలి

భూపాలపల్లి రూరల్: ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రధాని మోడీ హామీచ్చినందున నియోజకవర్గంలోని మాదిగలు, మాదిగ ఉప కులాలు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు బీజేపీ పార్టీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డికి ఓటేసి గెలిపించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్‌కుమార్‌మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు అంబాల చంద్రమౌళి, తిరుపతితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు బీజేపీకి మద్దుతు తెలుపతున్నామన్నారు.

ప్రజా సేవకే జీవితం అంకితం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి అర్బన్: ప్రచారం నిర్వహిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

శాయంపేట: నియోజకవర్గ ప్రజల సేవకే తమ జీవితం అంకితమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండలంలోని శాయంపేట, ఆరెపల్లి, మైలారం గ్రామాల్లో సోమవారం రాత్రి ప్రజా ఆశ్వీరాద యాత్రలో జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి యాత్ర నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో నిర్వహించిన రోడ్‌షోలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలు అధికారంలోకి వస్తే అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు, వివిధ కులవృత్తులకు సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. శాయంపేట మండల కేంద్రంలో రూ.1కోటితో కమ్యూనిటీ భవనాన్ని అన్ని హంగులతో నిర్మిస్తామని, చేనేత సొసైటీలో సభ్యత్వాలు ఇస్తామని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్‌ను త్వరలో కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, వైస్ మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, సీనియర్ నాయకులు గట్ల విజయపాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మామిడి శంకర్‌లింగం, డైరెక్టర్ దాసరి సమ్మయ్య, మాజీ చైర్మన్ దిడ్డి రమేష్, మాజీ సర్పంచ్ వల్పదాసు చంద్రమౌళి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: మిషన్ భగీరథ ద్వారా నియోజవర్గంలోని ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించినట్లు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద యాత్ర సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 24, 25వ వార్డులో నిర్వహించి మాట్లాడారు. 2018లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పట్టణ ప్రజలకి కావలసిన అవసరాలు అభివృద్ధి పనులపై అధ్యయనం చేసినట్లు తెలిపారు. అధ్యయనం చేసిన అనంతరం ప్రధాన సమస్యగా ఉన్న నీళ్ల, డ్రెయినేజీ వ్యవస్థ సమస్యను దాదాపు రూ.100 కోట్ల నిధులు కేటాయించి రూపుమాపినట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్నతమైన విద్య ప్రమాణాలతో ఇంటర్ కళాశాల డిగ్రీ కళాశాల బాలికల ఆశ్రమ పాఠశాల మైనారిటీ విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసుకొని ఎంతో ఘనంగా మెడికల్ కాలేజీలు కూడా ప్రారంభించినట్లు తెలిపారు. మరొక అవకాశం కల్పిస్తే భూపాలపల్లి పట్టణానికి సమగ్ర రూపకల్పనతో మాస్టర్ ప్లాన్ తీసుకువచ్చి డ్రెయినేజీ, విద్యుత్ వ్యవస్థపై ఎటువంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేస్తానన్నారు. చాలా ఏళ్ల క్రితం జీవనోపాధి కోసం వచ్చి నివసిస్తున్న చాలామందికి 58,59 జీఓల ద్వారా ఇంటి స్థలాలను, రాబోవు రోజుల్లో ఇళ్ల పట్టాలను అందించనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో 3వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాల, హైదరాబాద్ తరహాలో ఐటీ టవర్, ఇండస్ట్రియస్ సహకారంతో పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేసి జిల్లాలో ఉన్న యువతి,యువకులకు ఉన్న నైపుణ్యతను వెలికిలోకి తీసుకురావడం కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మొగుళ్లపల్లి: పెద్దకోమటిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంద రమణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కార్యవర్గ సభ్యులు మంద మాధవరెడ్డి సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే, అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



భూపాలపల్లి రూరల్: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జోరుక సదయ్య, వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, ఉప సర్పంచ్ మందసంజీవరెడ్డి, రైతు సమన్వయ కమిటీ గ్రామ అధ్యక్షులు ఉడుత కొమురయ్య, వార్డు మెంబర్ దొంగల రమేష్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ వేశాల రాజు పటేల్, శీలం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ.. పట్టణంలోని సుభాస్‌కాలనీలో 17 వ వార్డు కౌన్సిలర్ ముంజపల్లి మురళి, 16 వ వార్డు ఇన్‌చార్జ్ బైరెడ్డి లక్ష్మారెడ్డి, 29 వ వార్డు ఇన్‌చార్జ్ అల్లూరి కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను కాలనీ వాసులకు వివరిస్తూ సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వార్డుల అధ్యక్షులు రమేష్, గోగుల శ్రీనివాస్‌రెడ్డి, అర్బన్ బీసీ సెల్ అధ్యక్షుడు చుక్క బాలరాజుగౌడ్, నాయకులు కట్ల నరసింహాచారి, దాసరి బ్రహ్మారెడ్డి, భాస్కర్, సత్యనారాయణ, రజిత, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



శాయంపేట: వెంకటరమణారెడ్డికి హారతితో స్వాగతం పలుకుతున్న మహిళ



శాయంపేట: మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా



నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సతీష్‌కుమార్



సైదాపూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

- నియోజకవర్గంలో సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా చేశాం..
- హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్

సైదాపూర్: రెండుసార్లు గెలిపించారు.. అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేశా. మూడోసారి ఆశీర్వదించండి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఎలబోతారం, చింతలపల్లి, రాంచంద్రాపూర్, జాగీర్‌పల్లి, సైదాపూర్, వెన్కెపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుడి వరకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో సాగు నీరు, తాగునీటికి ఇబ్బంది లేకుండా చేశానని అన్నారు. తనపై పోటీ చేస్తున్న వ్యక్తి కరీంనగర్‌లో ఎస్సీ, బీసీలను నిలువునా ముంచాడని ఆరోపించారు. కార్యకర్తలను మానేరులో ముంచి హుస్నాబాద్‌కు వచ్చాడన్నారు. అలాంటి వ్యక్తిని నమ్ముకుంటే హుస్నాబాద్ ప్రజలను కూడా ముంచుతాడని పేర్కొన్నారు. సతీశ్‌కుమార్‌ను గెలిపిస్తే అవినీతి రహితంగా మిగితా పనులు పూర్తి చేసి, నియోజకవర్గాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతాడని మాజీ మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్ విండో అధ్యక్షులు తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, సర్పంచ్‌లు శిరీష, సుమలత, కాంతమ్మ, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి బీజేపీ నేతలు..

హుస్నాబాద్‌రూరల్: అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచి పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి విజయపాల్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి సతీష్, శ్రావణ్ బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారని తెలిపారు. రేపు మంత్రి హరీశ్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, వంగ వెంకట్రామిరెడ్డి, నాయకులు బీలు నాయక్, పెసరు సాంబరాజు, అన్వర్‌పాషా, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం జలాలతో పచ్చగా పొలాలు

చిగురుమామిడి: కాళేశ్వరం జలాలతో గ్రామాల్లో పంట పొలాలన్నీ పచ్చగా ఉన్నాయని, చెరువులు, కుంటల్లో నీరు పుష్కలంగా ఉన్నాయని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత, బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మామిడి అంజయ్య అన్నారు. సోమవారం చిగురుమామిడిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్‌కుమార్‌కు మద్దతు లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో చిగురుమామిడి మండలపరిషత్ ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, చిగురుమామిడి సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ మండల సమన్వయ సమితి అధ్యక్షుడు తిరుపతి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, నాయకులు శివప్రసాద్, శ్రీకాంత్, సదానందం, ఐరెడ్డి రాజిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



కమలాపూర్: వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతున్న గీతకార్మికుడు ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ సంఘటన మండలంలోని గూనిపర్తిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రామగోని సమ్మయ్య అనే గీత కార్మికుడు సోమవారం తాటిచెట్టుపై నుంచి జారి పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సమ్మయ్య కుల వృత్తిలో భాగంగా కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి జారి కిందపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే హనుమకొండలోని ఓ ఆస్పత్రికి తరలించారు.

నేటి నుంచి హోమ్ ఓటింగ్



హోమ్ ఓటింగ్‌పై సమీక్షిస్తున్న కలెక్టర్

పరకాల: అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం పట్టణంలోని రిటర్నింగ్ కార్యాలయంలో మంగళవారం చేపట్టనున్న పోస్టల్ బ్యాలెట్(హోమ్ వోటింగ్) విధానంపై సమీక్షించారు. నియోజకవర్గంలో 80 సంవత్సరాల వయస్సుతో పాటు దివ్యాంగులు 302 ఉండగా 50 ఓట్లను ఒక గ్రూప్‌గా చేసి ఆరు బృందాలను ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ కలెక్టర్‌కు వివరించారు. 21, 22వ తేదీన ఇంటి వద్ద ఓటింగ్ విధానం రహస్యంగా నిర్వహించాలన్నారు. కావాల్సిన పోస్టల్ బ్యాలెట్లతోపాటు పీఓ, ఏపీఓ, పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ఓటు వేసే సమయంలో వివిధ పార్టీల అభ్యర్థుల ఏజెంట్లకు సమాచారం తప్పకుండా ఇవ్వాలన్నారు. ఇంటి వద్ద ఓటరు లేకపోతే సమాచారం అందించి 23వ తేదీన కూడా నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లను రోజు వారీగా స్ట్రాంగ్‌రూంకు తరలించాలని ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అబ్జర్వర్

ధర్మసాగర్: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవీష్‌గుప్తా (ఐఏఎస్) సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని ధర్మసాగర్, దేవునూర్, రాపాకపల్లి సోమదేవరపల్లి, ముప్పారం, ఎల్కుర్తి గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిస్థితులను తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో సరియైన సదుపాయాలు, వసతులు కల్పించాలని సూచించారు. హోం ఓటింగ్ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీధర్‌రావు, ఎంపీడీఓ జవహర్‌రెడ్డి, సంబంధిత సెక్టర్ పంచాయతిరాజ్, రెవెన్యూశాఖ అధికారులతో పాటు ఆయా శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రవీష్‌గుప్తా

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9553955722
9010299096
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎన్. కల్యాన్ (S.R): 8686236437 (ఎల్కతుర్తి)
కె. సుధాకర్ (A.C.O): 9177258410 (హన్మకొండ)